
# కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

**• బీఆర్ఎస్ నాంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి సీహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్ • నాయకులతో కలిసి మల్లేపల్లిలో ప్రచారం**



మెహిదీపట్నంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సీహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్



గుడిమల్కాపూర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ విద్యార్థి విభాగం కార్యాలయాన్ని ప్రారంభించిన పార్టీ అభ్యర్థి ఆనంద్‌కుమార్ గౌడ్

మెహిదీపట్నం, నవంబర్ 16 : ప్రభుత్వ పథకాలతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఏదో ఒక విధంగా లబ్ధి పొందిందని, ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ నాంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి సీహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మెహిదీపట్నంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన ఆనంద్‌కుమార్‌గౌడ్ మల్లేపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో పార్టీ కోఆర్డినేటర్ ప్రదీప్‌కుమార్ అగర్వాల్, నాయకులు ప్రియాంక గౌడ్, మెట్టునటరాజ్, లక్ష్మీనారాయణ, సంతోష్‌కుమార్, దామోదర్ సింగ్, సుధీర్, దయానంద్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.


**బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి**

నాంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపునకు విద్యార్థి విభాగం నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి సీహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం గుడిమల్కాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ విద్యార్థి విభాగం కార్యాలయంలో ఆనంద్‌కుమార్ గౌడ్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో విద్యార్థి నాయకులు అప్పరెడ్డి ముఖేశ్, పార్టీ నాయకులు దామోదర్‌సింగ్, సుధీర్, విక్రం, సంగీత్ చౌహాన్, డివిజన్‌ల అధ్యక్షులు మెట్టునటరాజ్, లక్ష్మీనారాయణ, అభిషేక్ రాజ్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం ఖాయం..

**• బీఆర్ఎస్ చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డి**

చాంద్రాయణగుట్ట, నవంబర్ 16 : దక్షిణ భారత దేశంలో ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రిగా రికార్డ్స్ సృష్టించబోతున్నారని బీఆర్ఎస్ చాంద్రాయణగుట్ట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డి అన్నారు. గురువారం ఉప్పుగూడ డివిజన్ సాయిబాబానగర్, కృష్ణారెడ్డినగర్ బస్తీలో గులాబీ శ్రేణులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. సీనియర్ నాయకుడు బి.బాల్‌రాజు సీతారాంరెడ్డికి పూలమాలవేసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముప్పిడి సీతారాంరెడ్డి మాట్లాడుతూ.. దశాబ్దాలపాటు వెనుకబాటుకు గురైన పాతబస్తీని ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత అభివృద్ధిలో పరుగులు పెట్టించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఏన్నో ఏళ్లుగా ఇక్కడ ప్రజలను పట్టించుకొని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు రాగానే ఓటు రాజకీయాలు చేస్తున్నదని మండిపడ్డారు. మతం పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ ఓట్లు దండుకోవాలని చూస్తున్నదని అన్నారు. ప్రజల కోసం పని చేసే గులాబీ పార్టీకి తప్ప ఏ ఒక్క పార్టీకి కూడా ప్రజలను ఓటు అడిగే హక్కు లేదన్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన రాహుల్‌గాంధీకి కానీ ప్యారాచూట్ నాయకుడు రేవంత్‌రెడ్డికి గానీ ఏనాడైనా ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర ఉందా? అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికలు రాగానే కేసీఆర్‌ను విమర్శిస్తూ ఓటు రాజకీయాలు చేయడం మంచిది కాదన్నారు. ఎవరు ఎన్ని రాజకీయాలు చేసిన ప్రజలు తెలంగాణ ముద్దుబిడ్డ బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ వైపు ఉన్నారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముప్పిడి శోభారెడ్డి, ఆకుల శ్రీనివాస్, బ్రహ్మాచారి, పెద్దయ్య, సాయిలు, రామచంద్రం, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.



శివసాయినగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ముప్పిడి సీతారాంరెడ్డిని సన్మానిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు

## కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలి

**• న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రాధికాజైస్వాల్**



సమావేశంలో పాల్గొన్న న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రాధికాజైస్వాల్

నాంపల్లి కోర్టులు, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ) : వచ్చేనెల 9న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలని నాంపల్లి కోర్టుల న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాధికాజైస్వాల్ స్పష్టం చేశారు. న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా జడ్జి ప్రేమావతి ఆదేశాల మేరకు గురువారం సికింద్రాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కేసుల పరిష్కారానికి ఇరువర్గాల కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. రాజీకి వీలున్న కేసులను తొలగించేందుకు తోడ్పాటునందిచాలన్నారు. వివాహ సంబంధ, చెక్‌బౌన్స్, ఎక్సైజ్, రైల్వేకోర్టు, తదితర కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు సహకరించాలని తెలిపారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆశా రాజు, సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## మోసకారి కాంగ్రెస్‌ను నమ్మొద్దు..

**• బీఆర్ఎస్ బహదూర్‌పుర అభ్యర్థి మీర్ ఇనాయత్‌అలీ బాక్రి**





మేకలబండలో ప్రచారం నిర్వహిస్తున్న ఇనాయత్‌అలీ బాక్రి, ఆశీర్వదిస్తున్న మహిళ

చార్మినార్, నవంబర్ 16 : అధికారం కోసం కాంగ్రెస్ అయాచితంగా హామీలను గుప్పిస్తూ ప్రజలను మరోసారి మోసగించడానికి ప్రయత్నిస్తున్నదని బీఆర్ఎస్ బహదూర్‌పుర అభ్యర్థి మీర్ ఇనాయత్‌అలీ బాక్రి తెలిపారు. గురువారం అలియాబాద్, మేకలబండ, శారద కాలేజీ తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ కారక్యకర్తలతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీర్ ఇనాయత్‌అలీ బాక్రి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనతోపాటు బంగారు తెలంగాణ సాధన కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం పరితపిస్తున్నారని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. హైదరాబాద్‌ను అన్నిరంగాల్లో ముందజలో నిలిపే క్రమంలో సీఎం కేసీఆర్ పాతనగరంలోనూ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. కొత్త ఫ్లైఓవర్ బ్రిడ్జిలతో పాటు పార్కులు సైతం పాతనగర ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను మోసగించడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణ అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలంటే బీఆర్ఎస్‌నే గెలిపించాలని ఇనాయత్‌అలీ బాక్రి ప్రజలకు పిలుపునిచ్చారు.

## గౌలిపురాలో సామ సుందర్‌రెడ్డి ప్రచారం



బీఆర్ఎస్ యాకుత్‌పురా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి గురువారం గౌలిపురా డివిజన్‌లో నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని, కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయడానికి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ప్రచారంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్‌రాజు, సీనియర్ నాయకుడు బొడ్డు సాయిబాబా, సంతోష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

– చాంద్రాయణగుట్ట, నవంబర్ 16

## ఎన్నికల నిబంధనలను తప్పక పాటించాలి



ఆసిఫ్‌నగర్‌లో అభ్యర్థులకు సూచనలు చేస్తున్న అధికారులు

మెహిదీపట్నం నవంబర్ 16 : అసెంబ్లీ ఎన్నికల్లో నిబంధనలను అభ్యర్థులంతా కచ్చితంగా పాటించాలని నాంపల్లి నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డాక్టర్ మహ్మద్ ఇక్బాల్ సూచించారు. గురువారం ఆసిఫ్‌నగర్ తాసీల్దార్ కార్యాలయంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నాంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులతో అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ డాక్టర్ మహ్మద్ ఇక్బాల్ పలు సూచనలు చేశారు. ఎన్నికల నియమనిబంధనలను పాటించాలని, అధికారులు అన్ని రకాలుగా సహాయసహకారాలు అందిస్తారని తెలిపారు. సమావేశంలో పోలీస్ అబ్జర్వర్ రాహుల్ నాయర్, రిటర్నింగ్ అధికారి లావణ్య, నోడల్ అధికారి రాజావెంకట్‌రెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## లంగర్‌హౌస్‌లో బీఆర్ఎస్ ప్రచారం



లంగర్‌హౌస్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ

మెహిదీపట్నం, నవంబర్ 16 : కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ గురువారం ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేసిన పథకాలతో ప్రజలంతా అనేక రకాలుగా లబ్ధి పొందారని, వారంతా ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎన్ చంద్రకాంత్, నాయకులు నంతోట పల్లవి, కృష్ణదాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెహిదీపట్నంలో ఎంఐఎం ప్రచారం



నాంపల్లి నియోజకవర్గంలోని మెహిదీపట్నం, విజయ్‌నగర్ కాలనీ, ఆసిఫ్‌నగర్ డివిజన్లలో గురువారం ఎంఐఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ మాజీద్ హుస్సేన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎంఐఎం నాయకులు సయ్యద్ ముస్తాక్, డాక్టర్ షేక్‌ఖాసీం, ఎండీ మూసా, జాఫర్‌ఖాన్, ఆరిఫ్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం నవంబర్ 16